నేటి దినపత్రిక

సూర్య

మంగళవారం
19 మార్చి
2024
పేజీలు 8

అమరావతి

గుంటూరు, కృష్ణా



# రాజకీయ ఘనాపాటి

## నాడు జిల్లాకు ఖ్యాతి

**షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కూచిపూడి విజయ**

- నేడు పాలన వ్యాపారంలా మారింది
- పాలకులు బిజినెస్ మ్యాన్‌లా మారారు.
- నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా
- డబ్బు రాజకీయాలను శాసిస్తోంది
- తాడికొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తా

5లో

(గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో)

### పెయిడ్ ఆర్టికల్స్‌పై..

# గట్టి నిఘా పెట్టండి

**జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 18, మేజర్ న్యూస్ :** ప్రచార మాధ్యమాల్లో ప్రచురితం, ప్రసారమయ్యే పెయిడ్ ఆర్టికల్స్‌పై గట్టి నిఘా పెట్టాలని.. ఈ విషయంలో ప్రచార మాధ్యమాల ప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రచార మాధ్యమాలు అనుసరించాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌తో కలిసి సోమవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాలను మీడియా యూనిట్లు పాటించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల

మిగతా 2లో



# ఇరుకు సందుల్లో విద్యా సంస్థలు

- తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు
- ట్రాఫిక్ పోలీసుల జాడ కనుమరుగు
- ప్రైవేట్ విద్యా సంస్థలకు ఆట స్థలాలు, ఆహ్లాదం కరువు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నగరంలో కొన్ని విద్యాసంస్థలు ఇరుకు సందుల్లో, నడపడం వల్ల విద్యార్థులు, ప్రజలు, తీవ్ర ఇబ్బందులు, ఇక్కట్లు పడుతున్నారు. త్వరగా విద్యాసంస్థలకు చేరుకోవాలని ఆదుర్దా వల్ల కొన్నిచోట్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థల్లో స్వచ్ఛమైన గాలి, పచ్చదనం, పరిశుభ్రం, కరువైపోయాయి. నగరంలో ఇలా ఇరుకు సందులో నిర్వహించే విద్యా సంస్థల పట్ల పటిష్ట నిఘా కరువైంది. తరచూ పిల్లలు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారు. కాలుష్యం నుండి నివారణ ఎప్పుడు దీనికి తోడు విద్యాసంస్థల పరిసరాలలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య వల్ల పిల్లలు కాలుష్యం కోరల్లో మగ్గుతున్నారు. గంటలకొద్దీ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్ల నుండి వెదజల్లే పొగ వల్ల విద్యార్థులు, ప్రజలు కూడా తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. దీనివల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు ఎదుర్కొంటున్నారు. ఇరుకు సందుల్లో భవనాల్లో పాఠశాలలు నిర్వహించడం వల్ల ఆ ప్రాంతం, నిత్యం తీవ్ర ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుంటుంది. దీనికి తోడు తరుచూ తనిఖీలు నిర్వహించవలసిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఇష్టాను రీతిగా అనుమతులు మంజూరు చేయడం వల్ల, ప్రైవేట్ విద్యాసంస్థల వారికి ఆడింది ఆట, పాడింది పాటలా మారింది. భవనంపై భవనం ఇలా బహుళ అంతస్తులు నిర్మించాలనే తహతహ తప్ప విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ, ఆసక్తి, పట్టడం లేదు.

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## పెయిడ్ ఆర్టికల్స్‌పై గట్టి నిఘా పెట్టండి

నేపథ్యంలో మీడియా మాధ్యమాలు, మీడియా ప్రతినిధులు అనుసరించాల్సిన విధివిధానాలను వివరిస్తూ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించే విషయంలో మీడియా పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇందుకు అనుగుణంగా అన్ని మాధ్యమాల ప్రతినిధులు సహకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పెయిడ్ న్యూస్ అంశాన్ని ఆయన వివరిస్తూ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసినప్పటి నుండి పెయిడ్ న్యూస్ అంశాన్ని సునిశితంగా పరిశీలించాలన్నారు. జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) పటిష్ట పర్యవేక్షణతో పనిచేయాలన్నారు. నిర్ధేశించిన రేట్ కార్డు ప్రకారం పెయిడ్ న్యూస్‌ను గణించి, ఆ వ్యయాన్ని సంబందిత అభ్యర్థి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీచేసే లోక్‌సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసన సభ అభ్యర్థి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అమమతి ఉందన్నారు. అయితే పెయిడ్ న్యూస్ గా నిర్ధారణ అయిన ఆర్టికల్స్ కు సంబంధించి రేటు కార్డు ప్రకారం ఖరారు చేయబడిన సొమ్మును సంబంధిత అభ్యర్థికి అనుమతించి వ్యయం కింద జమచేయడం జరుగుతుందన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఎఫ్ఎం, కేబుల్‌నెట్‌వర్క్‌లో పెయిడ్ న్యూస్ విషయంలో సంబంధిత ఆర్‌వో నోటీసులు జారీచేస్తారని.. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అధికారాలు, పరిధిపై కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రింట్ మీడియాలో ప్రకటనలకు ముందస్తుగా ఎంసీఎంసీ నుంచి అనుమతి అవసరం లేదని.. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, కేబుల్ నెట్‌వర్క్, బల్క్ ఎస్ఎంఎస్, ఐవీఆర్ఎస్ యాడ్స్‌కు ఎంసీఎంసీ నుంచి అనుమతి అవసరమని వివరించారు. అనుమతి పొందిన అర్డరు కాపీ నెంబరును కూడా సంబంధిత ప్రకటనపై సూచించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని అన్ని ప్రచార మాధ్యమాలు తప్పనిసరిగా గమనించాలని ఆయన కోరారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రకటనలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పరిగణిస్తూ చట్టం ప్రకారం తగు చర్యలు చేపట్టడం జరుతుందని జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా మైత్రీ ఫౌండేషన్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు మండలం చిట్టిపాలెం గ్రామంలో గత వారంలో జరిగిన అగ్నిప్రమాదం లో లోకం వెంకటేశ్వరరావు (80) ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయింది. క్షణాల్లోనే మంటలు చెలరేగి కళ్ళ ముందే తమ వస్తువులు అన్ని కాలిపోయి కేవలం కట్టుబట్టలు తప్ప ఏమీ మిగలని పరిస్థితి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ సభ్యులు సోమవారం ఆ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి సుమారు రూ.7వేల విలువ గల బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు వితరణ చేశారు. ఈ సందర్భంగా సాయం అడిగిన వెంటనే స్పందించిన మైత్రీ ఫౌండేషన్ బృందానికి చిట్టిపాలెం గ్రామ పెద్దలు,ప్రజలు,బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ రమాదేవి కోశాధికారి శ్రవణం, శివ సభ్యులు రిలాక్స్ ప్రసాద్, వక్కంటి రమాదేవి, అనిల్, రామకృష్ణ మాస్టారు, నాగశ్రీను, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ లో కాల్ సెంటర్ ఏర్పాటు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదివారం తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవడానికి కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్లు1950, 08672-22525338 ఫోన్ చేసి సందేహాలు, ఫిర్యాదులు చేయొచ్చని కలెక్టర్ చెప్పారు.

# ఇరుకు సందుల్లో విద్యా సంస్థలు





(మొదటిపేజీ తరువాయి)

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలనే సామాజిక స్పృహ యాజమాన్యంలో లోపి స్తోంది. కొన్ని పాఠశాలల్లో వాచ్మెన్ లు కూడా కరువయ్యారు. క్రమబద్ధీకరించే వ్యవస్థ లేకపోవడం వల్ల విద్యార్థులు ట్రాఫిక్ కష్టాల్లో చిక్కుకుంటున్నారు.

**కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలకు ఆట స్థలాలు, ఆహ్లాదం కరువు**

విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి విద్యతో పాటు క్రీడలకు కూడా సమ ప్రాధాన్యం ఇవ్వాలి. కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలకి ఉన్న కాస్త స్థలము భవనాలు నిర్మించుకోవడం పైనే శ్రద్ధ తప్ప, విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడా స్థలం కూడా అవసరం అనే సామాజిక స్పృహ లోపిస్తోంది. దానికి తోడు ఆట లంటే ఏమిటో అన్న సంగతి కూడా బాల్యం మర్చిపోయే ప్రమాదం ఏర్పడింది. ముఖ్యంగా కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం లోపించిందని చెప్పవచ్చు. విశాలమైన తరగతి గదులు, చల్లని గాలి, వెలుతురు, పచ్చదనం చల్లని నీడను ఇచ్చే మొక్కలు, చెట్లు లేకపోవడం వల్ల పిల్లలకు సరిగా ఆక్సిజన్ కూడా అందడం లేదని చెప్పవచ్చు. మెయిన్ రోడ్డుకి సమీపంలో ఈ పాఠశాల ఉండటం వల్ల, అటు సినిమాకి వచ్చే సందర్శకులు, ఇటు షాపింగ్ మాల్ కి నిత్యం ఆ దారి వెంట వెళ్లే సందర్శకుల తాకిడి వల్ల, పాఠశాల వదిలిన సమయంలో ప్రజానీకం తో బాటు విద్యార్థులు కూడా ఈ ట్రాఫిక్ పద్మవ్యూ హంలో చిక్కుకుంటున్నారు. ఇలా పద్మవ్యూహంలో చిక్కుకున్న వాహనదారులు రేవతి సెంటర్ నుండి రామానాయుడుపేట సెంటర్ చేరడానికి కనీసం గంటకు పైగానే సమయం పడుతుంది. ఇలాంటి పాఠశాలలు నగరంలో ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి, అక్కడ పటిష్టమైన ప్రణాళికలు, కార్యచరణ రూపొందించి బాల బాలికలకు, వాహనదారులకు ఇబ్బంది కలగని రీతిలో విద్యాశాఖ అధికారులు తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రజలనుకుంటున్నారు.

**ప్రమాదాలు సంభవిస్తే ఎవరు బాధ్యులు**

ఈ వీధిలోనే గంగానమ్మ దేవాలయం ఉంది. ప్రతి పౌర్ణమికి అన్నదానం నిర్వహిస్తారు. అలాంటి సమయంలో ఈ రోడ్డులో భక్తులతో రద్దీ అనూహ్య రీతిలో ఉంటుంది. ముఖ్యంగా ఉత్సవాల సమయంలో రద్దీ చెప్పనక్కర్లేదు. ఒక్కసారి ఈ రోడ్డులో ప్రయాణం చేస్తే ఆ బాధ వర్ణనాతీతం. గంటలకొద్ది ట్రాఫిక్ జామ్‌లో ప్రజలు ఇరుక్కోవడం తథ్యం. నగరంలో ప్రసిద్ధిగాంచిన ఈ విద్యాసంస్థలో లెక్కకు మిక్కిలిగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు కూడా పటిష్ట ప్రణాళికలు రూపొందించుకొని కనీసం వారి విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో, ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా విడతల వారీగా విద్యార్థులను, పాఠశాల ప్రారంభించే సమయంలో విద్యార్థులను లోపలకు, అలాగే పాఠశాల వదిలిన సమయంలో అదే విద్యార్థులను బయటకు అంచలంచలుగా దగ్గరుండి పంపిస్తే బాగుంటుందని అనుకుంటున్నారు.

**ట్రాఫిక్ పోలీసుల జాడ ఏది ?**

అసలే పరీక్షల సమయం. దానికి తోడు ట్రాఫిక్ జామ్. దీనివల్ల విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరు అవుతామో? లేదో? అనే ఆదుర్దాతో, ఆందోళనతో ప్రమాదాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని జాగ్రత్తగా పాఠశాల వద్ద దించాలి, అనే తాపత్రయంతో గంటలకొద్దీ ట్రాఫిక్ చక్రబంధం లో చిక్కుకుంటున్నారు. అడుగు తీస్తే అడుగు వేయలేని దుస్థితి రేవతి సెంటర్ నుండి రామానాయుడుపేట సెంటర్ వరకు నిత్యం ఏర్పడుతోంది అనడంలో అతిశయోక్తి లేదు. దానికి తోడు విద్యార్థులను తీసుకువెళ్లే ఆటోల వల్ల కూడా ఈ ప్రాంతం తీవ్ర ట్రాఫిక్ లో మగ్గిపోతోంది. ఇలాంటి సమయంలో ట్రాఫిక్ పోలీసులు పట్టిష్టమైన చర్యలు తీసుకుంటే కొంతమేర ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించే అవకాశం ఉంటుంది. మరి ఆ దిశగా పోలీస్ శాఖ పనిచేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తారని పటిష్ట ప్రణాళికలు రూపొందిస్తారు అని ట్రాఫిక్ కష్టాలను అధిగమిస్తారని ఆశిద్దాం.

## పుల్లపాడులో ప్రజా దీవెన కార్యక్రమం



**పెడన, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచారంలో భాగంగా మండల పరిధి లో గల గొల్లపాడు గ్రామంలో ప్రజా దీవెన కార్యక్రమంలో అడుగడుగునా ప్రజలు తమకు నీరాజనాలు పలుకుతున్నారని నియోజకవర్గ వైసిపి శాసనసభ అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) అన్నారు. ఈ మేరకు పుల్లపాడు గ్రామంలో జడ్పీ చైర్మన్ ఉప్పల హారికతో కలిసి ప్రజాదేవన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజా దీవెన కార్యక్రమంలో భాగంగా పుల్లపాడులో ఉన్న భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి మరొక్కసారి ముఖ్యమంత్రిగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని మరియు పెడన నియోజకవర్గ శాసనసభ్యుడిగా నన్ను గెలిపించాలని రాము కోరారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 593కి పదిమంది గైర్హాజరు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పదోతరగతి తొలిరోజు పరీక్షలు అవనిగడ్డలో ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎన్ఆర్ఏ వికాస్ స్కూల్, శ్రీచైతన్య స్కూల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 593 మందికి గాను తొలిరోజు పదిమంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్టు ఎంఈవో ఎన్ శివశంకరరావు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 204కి 198 మంది హాజరు కాగా ఆరుగురు గైర్హాజరు అయ్యారు. ఎన్ఆర్వై వికాస్ స్కూల్లో 229 మందికి 226 హాజరు కాగా ముగ్గురు గైర్హాజరు, శ్రీచైతన్య స్కూల్లో 170కి 169 మంది హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయ్యారు.





## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**కంచికచర్ల మార్చి 18 మేజర్ న్యూస్ :** మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయని ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు మండలం మొత్తం 959 మంది విద్యార్థులు విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 922 మంది హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు. అక్షర స్కూల్ 165 కు గాను 154 ,విజయ రాణి ఏ సెంటర్ 160 కి గాను 158, మంది విజయ రాణి బి సెంటర్ 148 కి గాను 146, జిల్లా పరిషత్ హై స్కూల్ 182 మందికి గాను 176, ఉషోదయ స్కూల్ నుండి 172 మందికి గాను 165 , జిల్లా పరిషత్ హై స్కూల్ పరిటాల 132 మందికి గాను 123 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు కావలసిన సకల ఏర్పాట్లు చేసినట్లు, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు ఎం ఈ ఓ తెలిపారు.

## భోగి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాదివాడ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మోపిదేవి మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు భోగి రెడ్డి సాంబశివరావు తండ్రి సుబ్బారావు అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) భోగి రెడ్డి సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ నుండి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పెడన నియోజకవర్గం పరిధిలోని కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల్లో తాగునీటి సమస్య తలెత్తడంతో దాన్ని పరిష్కరించేందుకు 27 గ్రామాల్లో ట్యాంకర్లతో తాగునీటి సరఫరాకు కలెక్టర్ అనుమతి మంజూరు చేశారు. కృత్తివెన్ను మండలంలో 5 గ్రామాలు ఇంతేరు (పార్వతీపురం)ఉప్పులూరు, రామాపురం, సీతారాంపురం, మాట్లం, బంటుమిల్లి మండలంలో 5 గ్రామాలు బంటుమిల్లి వడ్లగరువు మల్లంపూడి, గార్లగుంట, కొత్తూరు, పెడన మండలంలో 17 గ్రామాలు కమలాపురం, ఉప్పల కలవగుంట, ఉప్పల కలవగుంటపాలెం, కోప్పల్లి, ముచ్చిలిగుంట, ముచ్చర్ల, ములమ్రి గుంట, గురువిందగుంట, కవిపురం, నేలకొండపల్లి, పెనుమల్లి, ఎస్వీపల్లి, దిరిశవల్లి, చోడవరం, పుల్లపాడు, చినపుల్లపాడు, దేవరపల్లి మొత్తం 27 గ్రామాలకు ఈనెల 20వ తేదీ నుండి ట్యాంకర్లతో తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తాసిల్దార్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామాల్లో తాగునీటి సరఫరా పర్యవేక్షించాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్య ఏర్పడకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి టి. శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, ఏ ఈ లు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.





## ఎన్నికల కోడ్ పార్టీ రంగులను మాయం చేస్తున్న పంచాయితీ సిబ్బంది

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ శనివారం నుండి అమలు కావడంతో ఫ్లెక్సీలను తొలగించి రాజకీయ నాయకులు విగ్రహాలకు మునుగులు వేశారు. అవనిగడ్డ పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాస రావు ఆద్వర్యంలో అవనిగడ్డ రోడ్డుకు ఇరువైవులా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను ఎన్నికల కోడ్ అమలు అయిన వెంటనే తొలగించాలని నూచించినప్పటికి ఎవరూ తొలగించకపోవడంతో సోమవారం తోట శ్రీనివాసరావు దగ్గరుండి వంచాయితీ వరిధిలో ఏర్పాటు వలు పార్టీలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను తొలగించారు. అదే విధంగా రాజకీయ నాయకులు విగ్రహాలకు ముఖాలు కనబడకుండా మునుగు సైతం వేయడంతో ఎన్నికల కోడ్ వంచాయితీ వరిధిలో కొట్టొచ్చినట్లుగా కనబడింది. 2022 నవంబర్ నెలలో జగన్మోహన్రెడ్డి అవనిగడ్డ బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ, ప్రధాన రహదారికి ఇరువైవులా ఉన్న చెట్లకు సైతం అధికార పార్టీ రంగులు వేయడంతో ఆ రంగులను మాఫీ చేసేందుకు తెల్ల రంగులు వేయడం ప్రధాన, ప్రతివక్ష పార్టీల జెండా దిమ్మలకు సైతం తెల్ల రంగులను వేయడంతో పాటు పార్టీ నేతలు ప్రజలు కుర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయగా ఆ బెంచీల రంగులను, గుర్తులను సైతం తోలగించేందుకు రంగులు వేస్తున్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :**రానున్న ఎన్నికల నేపథ్యంలో కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కోడూరు జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ ఇంటి వద్ద మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు పరిచయం చేశారు. అనంతరం సింహాద్రి చంద్రశేఖర్ కు కోడూరు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింహాద్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలు పద్ధతులు నుంచి తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి మరల అవనిగడ్డ నియోజకవర్గం లో సింహాద్రి రమేష్ బాబును మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కొండవీటి వెంకటనారాయణరావు పెద్ద సంఖ్యలో కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**కంచికచర్ల మార్చి 18 మేజర్ న్యూస్ :** బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర తెలుగు మహిళ  రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఎలగాని నూకాలమ్మ అన్నారు. కంచికచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గ బీసీ సెల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా  నూకాలమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా బీసీలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రంలో ఉన్న బీసీ లకుఅనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి వాటిని నూటికి నూరు శాతంఅమలు చేశారన్నారు . ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో బీసీ కార్పొరేషన్ల ద్వారా ఎందరో చేతి వృత్తుల వారికి వేలకోట్లసబ్సిడీ రుణాలను అందించడం జరిగిందన్నారు.నేడు ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బీసీ కార్పొరేషన్ల ద్వారా బీసీలకు అందాల్సినటువంటి రుణాలను ఎగవేత వేసివేల కోట్ల రూపాయలనును తన సొంతనికి వాడుకున్న ఘనుడని ఎద్దేవా చేశారు. బీసీ కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసి,బీసీలు అంటూ జబ్బ జరుస్తూన్న ఈ ముఖ్యమంత్రి రాష్ట్ర  బీసీలను పచ్చిగా మోసం చేశారని ఆమె ఆరోపించారు. నేడు టిడిపి బీసీల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిలో బీసీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ 4 వేల రూపాయలు అమలు చేయడం, బీసీసబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో ఒకటిన్నర కోట్లు ఖర్చు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహకాలను పునర్దించడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు వైసిపి ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి 16,800 పదవులు దూరం చేశారని ఆమె దుయ్యబట్టారు. టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునర్దించడానికి దేశం పార్టీ అధినాయకుడు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని, అన్ని సంస్థల్లో నామి నెటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు, చట్టబద్ధంగా కుల గణన నిర్వహిస్తాం, చంద్రన్న బీమా 10 లక్షలతో పునర్దిస్తాం పెళ్ళికానుకులను లక్ష రూపాయలకుపెంపు, విద్యా పథకాలు అన్ని పునర్దిస్తాం, బీసీ భవనాలు కమిటీ హాళ్లను నిర్మాణాలనుఏడాదిలో పూర్తి చేస్తామని టిడిపి జాతీయ నాయకులు  హామీ ఇచ్చారని తెలిపారు. కావున బీసీలంతా ఏకతాటిపై ఉండి రాష్ట్రంలో నందిగామ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిందిగా  నూకాలమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్  కార్యదర్శిలుఅల్లడి కోటేశ్వరరావు, మన బోతుల శ్రీరామ్ ,నందిగామ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వీరాంకి వీరాస్వామి, జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు గువ్వల సత్యనారాయణ, కోటేశ్వరమ్మ,దాసరి ప్రభు,పరిటాల శివకుమార్, నల్ల నాగుల అరుణ, గూడవల్లి గణేష్,ఒంటి పులి శంకర్, కుక్కల శ్రీను తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## పటమట నారాయణ విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థల్లో జరిగిన లుసీడా హ్యాండ్ రైటింగ్ పోటీల్లో పటమట నారాయణ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఐదు స్థాయిలలో నిర్వహించిన ఈ పోటీలలో లక్షకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పటమట నారాయణ విద్యార్థులలో 1వ తరగతికి చెందిన భావిక, 2వ తరగతికి చెందిన అన్వీ, 4వ తరగతికి చెందిన ఖ్యాతి, 6వ తరగతికి చెందిన నివేదిక విజేతలుగా నిలిచారు. ఈ లూసీడా హ్యాండ్ రైటింగ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు అభినందిస్తూ నారాయణ పాఠశాల ఏజీఎం మురళీ కిషోర్, ప్రిన్సిపాల్ కె.శామ్యూల్ రాజు, హైస్కూల్ కో ఆర్డినేటర్ ముత్తారెడ్డి, ఈ చాంప్స్ కోఆర్డి నేటర్ ఫాతిమా ఖాన్, లుసీడా హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ పుణ్యవతి విద్యార్థులను అభినందించారు.

## హంగ్రీ ఫర్ గోల్డ్‌తో బ్రిటానియా నూతన క్యాంపెయిన్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ బిస్కెట్ బ్రాండ్ బ్రిటా నియా, భారతదేశంలో ఒక మతంగా కొనసాగుతున్న క్రికెట్‌కు మించి, క్రీడల పట్ల ఆసక్తిని పెంచే దిశలో కొత్త క్యాం పోయిన్‌ను ప్రారంభించింది. భారతదేశం కోసం బ్రిటానియా ఒక కొత్త విజన్‌ను జారీలోకి తీసుకు వచ్చేందుకు టాలెంటెడ్ ఏజన్సీని నియమించింది. ఇది ఆశాజనకమైన, జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ భాగస్వామ్యంతో రూపొందించారు. ఆ విధంగా హంగ్రీ ఫర్ గోల్డ్ తెరపైకి రాగా, తమ తాజా క్యాంపెయిన్‌లో భారతదేశంలోని ఆరుగురు ప్రముఖ అథ్లెట్లు దేశవ్యాప్తంగా విభిన్న క్రీడలు, జెండర్లు, రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## అధికారులతో తహసీల్దార్ సమీక్ష



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్ కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎన్నికల కోడ్‌లోని నిబంధనలు తప్పనిసరిగా అమలు అయ్యేలా చూడాలని సూచించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టణంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సోమవారం ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లను విద్యాశాఖ అధికారులు చేసినప్పటికీ కొన్నిచోట్ల చీకటి గదులు, బెంచీల కొరత కన్పించింది. కొందరు విద్యార్థులు కేంద్రాలపై గందరగోళాన్ని ఎదుర్కొన్నారు. కొన్ని సెంటర్లో మాస్ కాపీయింగ్ గుర్తించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకుంది అధికారులు ధృవీకరించటం లేదు. మరికొన్ని సెంటర్లలో ఇన్విజీలేషన్ సిబ్బంది చూసీ చూడనట్టు వదిలేసారన్న



ఆరోపణలూ ఉన్నాయి. ఆరోపణలను విద్యాశాఖాధికారులు కొట్టిపారేస్తున్నారు. నియోజక వర్గంలో 47 కేంద్రాల్లో 8205 మంది పరీక్షలు రాస్తున్నారు.

# టీడీపీలోకి ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు



నందిగామ, మార్చి 18, మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్ మారం అమరయ్య,13వ వార్డు కౌన్సిలర్ గద్దె శేషు కుమారి, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దె రమేష్, వైసీపీ నేతలు గద్దె నరసింహారావు, మారం రమేష్ వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతల బృందం, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, తెదేపా,భాజపా,జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య తో కలిసి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్ని, సౌమ్య లు మాట్లాడుతూ వసూల్ బ్రదర్స్ నియంత పోకడలకు నిదర్శనమే స్వచ్ఛందంగా ఈ తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి.కౌన్సిల్ సమావేశాలలో కౌన్సిలర్ల హక్కులను కూడా కాలరాస్తూ మొండితోక సోదరులు చేసిన అరాచకాలు లెక్కలేనన్ని ఉన్నాయి.నందిగామ మున్సిపల్ మహిళ చైర్మన్ ను ఈ అధికార పార్టీ మొండితోక సోదరులు ఎంత అవహేళనకు గురి చేశారో నందిగామ ప్రజానీకానికి అంతా సుపరిచితమే అన్నారు.మే 13 తో తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కానున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ పిల్లికి ముచ్చెమటలు పడుతున్నాయి.నిన్న చిలకలూరిపేట బొప్పిడి వేదికగా జరిగిన బహిరంగ సభతో గొడ్డలి పోటు అబ్బాయికి ప్రజాగళం సభ గుండెపోటుగా మారింది.రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీ,భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చల్లా సరోజినికి ఎమ్మెల్యే నివాళులు

నందిగామ, మార్చి 18, మేజర్ న్యూస్ : పట్టణంలోని 4 వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల బ్రహ్మం మాతృమూర్తి చల్లా సరోజినీ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగలా శివపార్వతుల కళ్యాణం



నందిగామ, మార్చి 18, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 71వ శ్రీరామ కోటి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు సోమవారం ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్, సీతారామ నామ సంకీర్తన సంగం అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు పారేపల్లి సాయిబాబు, దుడ్డు నాగేశ్వరరావు, పులిపాటి శ్రీనివాసరావు సంఘ సభ్యుల పర్యవేక్షణలో వేద పండితులు సన్నిధానం కిషోర్ శర్మ వైదిక సాంప్రదాయ పద్ధతులు శివనామ స్మరణ నడుమ ఆలయంలో పూలతో అలంకరించిన కళ్యాణ వేదికపైశ్రీ శివపార్వతుల దివ్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల ప్రత్యేక అలంకరణ సెట్టింగ్ అందరిని ఆకట్టుకుంది, కంభంపాటి రామ్మూర్తిచే సుందరకాండ కథాగానం, నందిగామ శ్రీ సత్య సాయి బాబా భజన సమాజం చే దివ్యనామ సంకీర్తనలు, బ్రహ్మశ్రీ అవంచ సీతారాంచే భగవద్గీత -భక్తి యోగం ఉపన్యాసం, రాత్రి ఆత్మూరి మౌనిక భరతనాట్య ప్రదర్శన, శ్రీ లక్ష్మీ బాలాజీ స్వామి కోలాట ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.

## కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి




పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని సిఐటియు ఆధ్వర్యంలో ఫిరంగిపురం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వలేదని వెంటనే వారికి జీతాలు ఇవ్వాలని పెద్దకాకాని పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ 8 నెలలుగా పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వకపోతే వారు ఏమి తిని బ్రతకాలని ఇది సరైనది కాదని వెంటనే ఫిరంగిపురం పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని సబ్బులు నూనె యూనిఫామ్ మాస్కులు గ్లౌజులు చెప్పులు ఇవ్వాలని టెండర్లు ప్రతిపాదన పంపాలని పెరిగిన ధరలకు అనుకూలంగా జీతాలు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాజా రమేష్ కార్మికులు పాల్గొన్నారు.

## ఓటిటీలపై కేంద్ర నిషేధం ప్రజాస్వామ్య పరిరక్షణే

### సినీ దర్శకుడు దిలీప్ రాజా



తెనాలి,మేజర్ న్యూస్: విచ్చలవిడి శృంగారాన్ని చూపిస్తున్న 18 ఓటీటీ ప్లాట్ ఫామ్ లను కేంద్ర ప్రభుత్వం తాజాగా నిషేధించడం దేశ ఆచార సంప్రదాయాలను గౌరవించడమే నని 'మా-ఎపి' వ్యవస్థాపకులు,సినీ దర్శకులు దిలీప్ రాజా అన్నారు. పెదరావూరులోని ఆయన స్టూడియోలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఆయా ఓటీటీలకు చెందిన సోషల్ మీడియా ఖాతాలను కూడ బ్లాక్ లోపెట్టి మితి మీరిన శృంగారాన్ని అదుపులో పెట్టె ప్రయత్నాన్ని కేంద్ర సమాచార ప్రసార శాఖ చేసిందన్నారు.దీనివలన 57 సోషల్ మీడియా ఖాతాలు,19 వెబ్ సైట్లు, 10 యాప్ లను భారతదేశంలో ఇకనుండి చూడలేరని ఆయన పేర్కొన్నారు.ఈ అంశాన్ని ఎన్నో పర్యాయాలు తాను కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి మురుగన్ కు స్వయంగా మొరపెట్టుకున్నానని అలాగే ప్రసారభారతి సిఇఓను లిఖిత పూర్వకంగా మా-ఎపి తరపున కోరినట్టుగా దిలీప్ రాజా తెలిపారు.నేటి యువతరంలో కొందరు సెల్ఫోన్లో పోర్న్ వీడియోలు చూస్తూ పెడధోరణులకు గురి అవుతున్నారని ఆయన చెప్పారు. భారత దేశంలో ఊపిరి పీలుస్తూ దేశ ఆచార సాంప్రదాయాలను మంటగలపటం పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఓటీటీ, వెబ్ సైట్లు,సోషల్ మీడియాలపై సెన్సార్ విధిగా ఉండితీరాలని ఆయన కేంద్రానికి తిరిగి మనవి చేశారు.ద




## ఎన్నికలలో మాదిగలు అప్రమత్తంగా ఉండాలి

నందిగామ, మార్చి 18, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నందిగామ నియోజకవర్గ ఇన్ఛార్జి కనకపుడి వెంకటరత్నం మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో మాదిగలు అప్రమత్తంగా ఉండాలని మేము అధికారంలోకి వస్తే వర్గీకరణ చేస్తామని కొంతమంది,ఆపార్టీని గెలిపిస్తే వర్గీకరణ అవుతుందని కొంతమంది మరలా మనదగ్గరకు రాబోతున్నారు కనుక వచ్చేవాళ్ళను ఇంకా ఎంతకాలం ఈ మాటలు చెప్తారని నిలదీసేలా మాదిగలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు యద్దనపూడి లక్ష్మణ్ మాదిగ,నంద్రు మరియదాస్ మాదిగ, కోట అశోక్ మాదిగ, మార్కపుడి యాకోబు మాదిగ,కోట చిన స్వామి మాదిగ,గద్దల కొండా మాదిగ, మహిళా నాయకురాళ్ళు మాడుగుల నాగమ్మ మాదిగ,నూకపోగు జ్యోతి మాదిగ, చందర్లపాడు మండల కన్వీనర్ కోట సత్యనంధం మాదిగ, కంచికచర్ల మండల కన్వీనర్ ప్రతిపాటి నగుల్ మీరా మాదిగ, ముప్పాళ్ళ గ్రామఅధ్యక్షులు కోట అప్పారావు మాదిగ,కొండ్రు నాగరాజు మాదిగ,మంద చిన్ని మాదిగ, సంగం రవి మాదిగ, కమ్మంపాటి సూరి మాదిగ,గుండెపోగు రాముడు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ఉల్లంఘున పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాలు ఎన్నికల నియమావులకి విరుద్ధంగా పొన్నూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ శనివారం వెనిగండ్ల మైత్రి కళ్యాణ మండపంలో వాలంటీర్లతో సమావేశం నిర్వహించడం చట్ట విరుద్ధమని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ ఆరోపించారు ఎలాంటి ప్రభుత్వ హోదా లేకుండా ప్రభుత్వ వాలంటీర్లతో సమావేశం నిర్వహించి ఎన్నికలలో లబ్ధి పొందాలని అంబటి మురళీకృష్ణ ఈ చర్యకు పూనుకున్నారని పొన్నూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## నాణ్యతగల రోడ్డు నిర్మాణం నిర్వహణ సులభం



పెదకాకాని మేజర్ న్యూస్ : నాణ్యతతో రోడ్డు నిర్మాణాలు చేపడితే భవిష్యత్లో వాటి నిర్వహణ సులభంగా ఉంటుందని సెంట్రల్ రోడ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, మాజీ చీఫ్ సైంటిస్ట్ కె.రామాంజనేయులు అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం, నిర్వహణలపై "కన్స్ట్రక్షన్ అండ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఫ్లెక్సిబుల్ పేవ్మెంట్స్" అంశం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరయిన కె.రామాంజనేయులు విద్యార్థులకు రోడునిర్మాణాలలో అధునాతన పద్ధతులను వివరించారు. నాణ్యతాలోపాలు గల రోడ్డు నిర్మాణాల వలన ఏర్పడు దుష్ఫలితాలను తెలియజేశారు. రోడ్డు నిర్మాణాలు సరైన పద్ధతులలో నిర్వహించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు అధికం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం వలన నిర్మాణ వ్యయం, నిర్వహణ ఖర్చు, సమయం అదా చేయవచ్చని వివరించారు. అనంతరం కె.రామాంజనేయులును వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.వై. మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అడ్మిన్ డా.ఎన్. కుమారస్వామి, డీన్ ఆఫ్ అకడమిక్ డా. కె.గిరిబాబు, సివిల్ విభాగాధిపతి డా.టి.శ్రీధర్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాజకీయ ఘనాపాటి - నాడు జిల్లాకు ఖ్యాతి



**షర్మిల సమక్షంలో కాంగ్రెస్లో చేరిన కూచిపూడి విజయ**

**నేడు పాలన వ్యాపారంలా మారింది**

**పాలకులు బిజినెస్ మ్యాన్ లా మారారు.**

**నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా**

**డబ్బు రాజకీయాలను శాసిస్తోంది**

**తాడికొండ నుంచి కాంగ్రెస్ అభర్తిగా పోటీ చేస్తా**

**కంపెనీలు రావు.... ఉద్యోగాలు లేవు... రాష్ట్రంలో పాలకులు పరిపాలనను వ్యాపారంలా మార్చారు... డబ్బే రాజకీయాలను శాసిస్తోంది.. బాగా చదివిన యువత నిరుద్యోగులుగా మారి బ్రతుకు కోసం జీవన పోరాటం చేస్తున్నారు.. సాక్షాత్తు రాష్ట్ర పాలకులు బిజినెస్ మ్యాన్‌గా మారిపోయారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి... నిజాయితీ నిబద్ధతకు విలువ లేకుండా పోయింది. రాజకీయాల్లో పారదర్శకత లోపించింది. గుంటూరు జిల్లా కే ఎనలేని కీర్తి తెచ్చి నాడు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిన ఉన్నత విద్యావంతురాలు గుంటూరు జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ కూచిపూడి విజయ తన మనోభావాలను నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో పంచుకుంది. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె వైఎస్ కుమార్తె షర్మిల పిసిసి బాధ్యతలు చేపట్టడంతో ఇటీవల తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తిరిగి షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచి ఆశయంతో తెదేపాలో చేరిన విజయకు ఆ పార్టీలో గుర్తింపు లేకపోవడంతో పాటు పార్టీ పరంగా అవకాశాలు కూడా దక్కలేదు. ఆమె భర్త కూచిపూడి సాంబశివరావు వైయస్ రాజశేఖర్ రెడ్డి కి.ఆప్తుడుగా, అత్యంత సన్నిహితులుగా కొనసాగారు. షర్మిల పిలుపుమేరకు మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు.... మరో నెల రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాడికొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని భావిస్తోంది...**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడైన నాయకుడు కూచిపూడి సాంబశివరావు భార్య విజయ. ఆమె ఉన్నత విద్యావంతురాలు. సేవా భావాలను పుణికి పుచ్చుకొని సమాజ సేవ చేయాలనే సంకల్పంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో, భర్త సాంబశివరావు ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 2004లో రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. నాగార్జున యూనివర్సిటీలో బోటనీ డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న విజయను రాజకీయాల్లోకి రావాలని ఆయన కోరారు. అప్పటికే ఆమె భర్త సాంబశివరావు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పనిచేస్తున్నారు.

**రాజకీయ నేపథ్యం ఇలా....** కూచిపూడి కుటుంబం రాజకీయ జీవితం ఎక్కువ కాలం కాంగ్రెస్‌లోనే కొనసాగింది. సాంబశివరావు ది అమృతలూరు మండలం వ్యాపర్రు గ్రామం కాగా, విజయ. బాపట్ల జిల్లా ఈతెరు గ్రామానికి చెందినవారు. చదువుకునేటప్పటి నుంచి రాజకీయాల పట్ల ఉత్సాహంగా ఉండే విజయ కూచిపూడి సాంబశివరావు ప్యానెల్‌లో ఎన్ఎస్‌యుఐ రిప్రజెంట్‌గా పోటీ చేసి విజయం సాధించారు. 1982లో నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ఎన్ఎస్‌యుఐ ఎన్నికల్లో కూచిపూడి సాంబశివరావు అధ్యక్షుడిగా పోటీ చేశారు. నేడు డబ్బే ప్రధానంగా నీతి, నిజాయితీ కొరవడిన రాజకీయాలు కొనసాగుతున్నాయి. 1984లో సాంబశివరావుతో విజయకు వివాహం జరిగింది. భార్యాభర్తలు ఇరువురికి రాజకీయాల్లో రాణించాలని ఉత్సాహం ఉండటంతో అప్పుడు కాంగ్రెస్ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎం ఎస్ యు ఐ విభాగంలో ఎస్సీ రిజర్వేషన్ కేటగిరి లో ఉన్న తాడికొండ నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా కూచిపూడి సాంబశివరావు కాంగ్రెస్ టికెట్ కేటాయించారు. అప్పుడు స్వల్ప మెజార్టీతో ఆయన ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టకుండా, వైయస్ రాజశేఖర్ రెడ్డి తోనే తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. పార్టీలో అనేక పదవులు నిర్వహించారు. 1999లో తిరిగి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి మళ్లీ ఓడిపోయారు. 2009లో వేమూరు నుంచి పోటీ చేయాలని ప్రయత్నించారు. 2005లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సాంబశివరావు ను. రాష్ట్ర గ్రంథాల సంస్థ చైర్మన్ గా.నియమించడం, ఆయన అసంతృప్తి గానే. ఆ పదవిని స్వీకరించాలని అప్పట్లో కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు. ఇదిలా ఉండగా. 1991లో నాగార్జున యూనివర్సిటీలో బోటనీ డిపార్ట్మెంట్లో విజయ ప్రొఫెసర్ గా జాయిన్ అయ్యారు. 15 సంవత్సరాల పాటు సర్వీసు చేశారు. అనంతరం వర్సిటీకి వచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి విజయను రాజకీయాల్లోకి రావాలని కోరారు. దీంతో విజయ అంగీకరించి తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. 2006 జూన్లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గుంటూరు జిల్లా కొల్లిపర మండలం నుంచి ఆమె జడ్పిటిసి సభ్యురాలుగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో మాట్లాడి ఆమెను జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా ఎంపిక చేశారు. ఐదేళ్లపాటు చైర్ పర్సన్‌గా ఆమె కొనసాగారు. ఉన్నత విద్యావంతురాలు కావడంతో ప్రతి గ్రామానికి తిరిగి స్థానికంగా ఉన్న జడ్పిటిసి, ఎంపీపీ ఎమ్మెల్యేలను కలుపుకొని పోతూ అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి. రాష్ట్ర వ్యాప్తంగా జడ్పీ చైర్ పర్సన్ లలో మేటిగా గుర్తింపు పొందారు.

**సంక్షేమానికి శ్రీకారం..** కూచిపూడి విజయ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఉన్న సమయంలో గుంటూరు జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగాయి. నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పల్నాడు ప్రాంతంలోని అనేక గ్రామాల్లో పర్యటించి రోడ్లు, మంచినీటి వసతి, ఇందిరమ్మ గృహాలు ఏర్పాటు చేయడంలో ఆమె కృషి ఎంతో ఉంది. నాడు మంచినీరు వస్తది లేకుండా ఇబ్బంది పడుతున్న శిరి గిరిపాడు గ్రామానికి దూరంగా బోర్లు వేయించి తాగునీరు అందించారు. ఇప్పటికీ ఆ గ్రామంలో విజయ పేరు మారుమోగుతూ ఉంటుంది. జిల్లాలో ఉన్న అనేక గ్రామాల్లో మంచినీటి సంపులు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు.

**విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన విజయ** ఉన్నత విద్యావంతురాలు కావడం, జిల్లా పరిషత్ చైర్మన్గా ఉన్న కూచిపూడి విజయ జిల్లాలో విద్యాభివృద్ధికి పెద్ద పీట వేశారు. ప్రాథమిక విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. పాఠశాలల్లో ఆట స్థలాలు కబ్జాకు గురికాకుండా కాపాడగలిగారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా పాఠశాలలో పదో తరగతి. చదివే విద్యార్థులకు పోషకాహార పథకాన్ని ప్రవేశపెట్టి నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నుంచి ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థుల విజయానికి దోహదపడే విజయ దీపిక స్టడీ మెటీరియల్ ను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత తయారు చేయించి అన్ని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. నాడు విజయ ప్రవేశపెట్టిన ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతూనే ఉంది. విద్యార్థుల వసతి గృహాలకు చక్కటి. వసతులు కల్పించి పలువురి మన్ననలు అందుకున్నారు.

**జిల్లా పరిషత్ ఆస్తులకు రక్షణ** గుంటూరు జిల్లా పరిషత్ కు సంబంధించి ఆక్రమణంలో ఉన్న పలు ఆస్తులకు రక్షణ కల్పించడంలో ఆమె ఎంతో కృషి చేశారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టే పనుల్లో జడ్పిటిసి సభ్యులకి ప్రాధాన్యత ఇచ్చేలా నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి మెప్పించి ఉత్తర్వులు జారీ చేయడంలో ఆమె విజయం సాధించారు. అంతేకాకుండా జిల్లా పరిషత్ నిధులను స్థానిక ఎమ్మెల్యేలకు కేటాయించలేమని, ఆ నిధులతో జడ్పీ సభ్యులకు కేటాయించి పనులు చేపిస్తామని గట్టిగా తన వాదనను ప్రభుత్వానికి వినిపించారు.

**ప్రస్తుత రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు**

సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ రాజకీ యాల్లో కొనసాగిన కూచిపూడి కుటుంబం ఐదేళ్లపాటు తెదేపాలో కూడా కొనసాగింది. దీనిపై ఆమె తనదైన శైలిలో మాట్లాడారు. రాష్ట్ర విభ జన తర్వాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదనుకున్నాను... కొంతమంది తెదేపా సీనియర్ నాయకులు తెదేపాలోకి వస్తే మహిళగా మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు. పార్టీలోకి రావాలని కోరారు. అప్పుడు పార్టీలో చేరా ను. జిల్లాలో ఎస్సీలకు రిజర్వ్ లో ఉన్న నియోజకవర్గంలో తనకు తెదేపా ప్రాధాన్యత ఇవ్వలేదు. చైర్ పర్సన్ గా ఉన్న కాలంలో గుంటూరు జిల్లా అభివృద్ధికి ఎన్నో పథకాలు రూపొందించినా. నాటి సేవలను తెదేపా నేతలు గుర్తించకపోవడం తనకు బాగా కలిగించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసిపి ఇప్పటికే నాలుగు ఎమ్మెల్యే స్థానాలను మహిళలు కేటాయించింది. ఆ దిశగా తెదేపా ఆలోచనలు లేవు. ఇది కూడా బాధాకరమే. నేడు డబ్బు రాజకీయాలను శాసిస్తోంది. ప్రజల్లో మంచి గుర్తింపు దక్కినా డబ్బు లేకపోతే రాజకీయాల్లో రాణించలేమనే పరిస్థితి కని పిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు సీటు ఇవ్వాలని తెదేపా అధినేతను కోరినా ప్రయోజనం దక్కలేదు. జడ్పీ చైర్ పర్సన్‌గా పనిచేసిన తనకు జిల్లా వ్యాప్తంగా మంచి పరిచయాలు ఉన్నాయని చెప్పారు. మహిళలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడంలో గుంటూరులో తెదేపా విఫలమైనట్లు తాను భావిస్తున్నానన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుంది** ఇప్పటికిప్పుడు కాకపోయినా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని భావించి పిసిసి అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో తాను తన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విజయ చెప్పారు. మే నెలలో జరుగను న్న ఎన్నికల్లో తాడికొండ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్టు చెప్పారు.



1982వ సంవత్సరం ఎన్ఎస్ యుఐ నుండి వైఎస్ రాజశేఖరరెడ్డితో కాంగ్రెస్ పార్టీలో కలసి ప్రయాణం చేసిన కూచిపూడి సాంబశివరావు









## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు రాజకీయ పార్టీలు సహకరించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు రాజకీయపార్టీలు పూర్తి సహాకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలసి ఎన్నికల ప్రవర్తన నియమా వళి, ఎన్నికల ఖర్చులు తదితర అంశాలపై రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్), భారతీయ జనతా పార్టీ తరుపున రాచమల్లు భాస్కరరావు, కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా (మార్సిస్ట్) వై కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగుదేశం పార్టీ తరుపు నకంచర్ల శివరామయ్య (కార్యాలయ కార్యదర్శి), వైయస్సార్సిపి తరపున అత్తోట జోసఫ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడ తలో రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవ ర్గాలకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. రిటర్నింగ్ అధికారులు 18-04-2024 తేదిన నోటిఫికేషన్ జారీ చేయటం జరుగుతుందని, ఏప్రిల్ 25వ తేది నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు అని, 26వ తేదీని నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుం దన్నారు. ఏప్రిల్ 29వ తేది నామినేషన్ల విత్ డ్రా కు చివరి రోజు అన్నారు. ఎన్నికలు 13-05-2024 జరుగుతాయని, ఓట్లు లెక్కింపు 04-06-2024న జరుగుతుందని, జూన్ 6వ తేదిలోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించన ప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిం దని, నియమవళి అమల్లోకి వచ్చిన 24 గంటల్లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ప్రజాప్రతిని ధులు, రాజకీయపార్టీల నాయకులు, ప్రభుత్వ ప్రచార పధకాల పోస్టర్లు తొలగించటం జరిగింద న్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న రాజకీయపార్టీల ప్రచార పోస్టర్లను 48 గంటల్లో తొలగించటం జరిగిందన్నారు. ప్రైవేటు స్థలాలు, భవనాల్లో ఉన్న ప్రచార ఫ్లెక్సిలకు సంబంధించి 72 గంటల్లో సంబంధిత యజమానులు ఫ్లెక్సీల ఏర్పాటుకు అమోదం తెలుపుతూ స్వీయ డిక్లరేషన్ రిటర్నింగ్ అధికారికి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎంపి లేదా ఎంఎల్ఏ నిధులు లేక ఇతర ప్రభుత్వ పథకాల నిధులతో నిర్వహించే వాటర్ ట్యాంకులు, అంబులెన్సులు వంటి వాటిపై ఎంపి, ఎంఎల్ఏలు వంటి ప్రజా ప్రతినిధుల ఫొటోలు తీసివేయటం జరిగిందన్నారు. మంత్రులు, ప్రజా ప్రతినిధుల పర్యటనలో అధికారులు పాల్గొనరని, ప్రభుత్వ గెస్ట్ హౌస్ లను అన్నింటిని రిటర్నింగ్ అధికారుల ఆధీనంలోకి తీసుకోవటం జరిగిందన్నారు. ఇక నుంచి విద్యుత్, నీటి బిల్లులు తదితర రసీదులపై ప్రజా ప్రతినిధుల ఫొటోలు, సందేశాలు వంటివి లేకుండా ప్రజలకు అందించటం జరుగుతుందన్నా రు. మంజూరు చేసిన అభివృద్ధి పనులలో ప్రారం భం కాని వాటిని నిలిపివేయటం జరుగుతుందని, జరుగుతున్న పనులు యధావిధిగా కొనసాగిం చటం జరుగుతుందన్నారు. శాఖల వారీగా పనుల వివరాలను సేకరించటం జరుగుతుందని, అత్యవస˘రమైన పనులు ఎన్నికల సంఘం అనుమతితోనే నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎన్నికల ఖర్చు కు సంబంధించిన రాజకీయపార్టీలు, అభ్యర్దులు నిర్దేశించిన ఫార్మేట్ లో ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ కమిటీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పార్లమెంట్ అభ్యర్ధికి రూ.95 లక్షలు, అసెంబ్లీ అభ్యర్ధికి రూ.40లక్షలు ఖర్చు చేసుకునే పరిమితి ఉందన్నా రు. రాజకీయపార్టీలు, అభ్యర్ధులు ఖర్చులను ప్రత్యేక టీంలు నిరంతరం పర్యవేక్షించి, ఖర్చులను నమోదు చేయటం జరుగుతుందన్నారు. ప్రచార పోస్టర్లు, ప్రకటనల మ్యాటర్ ను ముందుగానే ఎంసీఎంసీ కమిటీ వద్ద అనుమతి తీసుకొని పబ్లిష్ చేయాల్సి ఉంటుందన్నారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మంగళగిరిలో 4000 వరకు తోపుడు బండ్లపై రాజకీయ పార్టీల ప్రతినిధుల బొమ్మలు, పేర్లు ఉన్నాయని వాటిని వెంటనే యజమానులు కవర్ చేసుకొన్న తరువాత మాత్రమే రహదారిపై వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. దుకాణాల పై ఏర్పాటు చేసి పార్టీ గ్లోసైన్ బోర్డులకు సంబ ంధించి యజమానులు డిక్లేరేషన్ అందించాలని, రహదారులపై ఏర్పాటు చేసిన బెంచీలపై ఉన్న రాజకీయ పార్టీల నాయకుల పేర్లను కవర్ చేయా లన్నారు. రాజకీయ పార్టీలు దీనికి సహకరించా లన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, ఆర్డీవో పి శ్రీఖర్, గుంటూరు పార్లమెంట్ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు , ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ అధికారి శివరామ కృష్ణ, ఏఈఆర్ఓ లు పాల్గొన్నారు.

# చట్టాలపై సరైన అవగాహన ఉండాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విద్యార్థులు కార్పొరేట్ లా ప్రాక్టీస్ చేయాలంటే కాంట్రాక్టుల చట్టంపై సరైన అవగాహన ఉండాలని తెలంగాణలోని హైకోర్టు అడ్వకేట్ అసద్ హుస్సేన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో " కార్పొరేట్ లీగల్ ప్రాక్టీస్ అండ్ జనరల్ లిటిగేషన్ " అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణలోని హైకోర్టు అడ్వకేట్ అసద్ హుస్సేన్ మాట్లాడుతూ న్యాయ వాద వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత విద్యార్థులు ఎదుర్కోవాల్సిన సవాళ్ల గురించి తెలియజేశారు. ప్రజల కోసం న్యాయపోరాటం చేయాలనుకుంటే ముందుగా చట్టంలోని మౌలికాంశాలను అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సివిల్ ప్రొసీజర్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్, కార్పొరేట్ చట్టాల పరస్పర సంబంధం గురించి వివరించి న్యాయ అభ్యాసానికి పునాదిగా ఉద్బోధించారు. కం పెనీల ప్రాథమిక నిర్మాణం మరియు చట్టపరమైన బాధ్యతలతో పాటు వాటి పని గురించి ఆయన వివరించారు. కంపెనీ బోర్డు తీర్మానాలు, ఫోర్జరీ కేసులు, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్‌లు మొదలైన కేసుల్లో వివాదాలు ఎలా తలెత్తుతాయి మరియు చట్టపరమైన విధానా లు ఎలా ప్రారంభమవు తాయి అనేదానికి విద్యార్థులకు ఆచరణా త్మక ఉదాహరణ లను అందిం చాడు. కంపెనీ ఇన్‌కా ర్పొరేషన్, అణ చివేత, దుర్విని యోగం, షేర్‌హోల్డింగ్ మొదలైన వివిధ వివాదాల గురించి కూడా తెలియజే శారు. ఒక కార్పొరేట్ న్యాయవాది కోర్టు అధికార పరిధిని తెలుసుకోవడం, వర్తించే నిబంధనలు, కోర్టు మర్యాదలు మొదలైనవి వంటి విధానప రమైన అంశాలను కూడా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా సిబ్బంది, విద్యార్థులు ఉపన్యాసంలో పాల్గొన్నారు.

# జైనులను గుర్తించి గౌరవించిన సీఎం జగన్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దేశంలోనే మొట్టమొదటి సారిగా జైన మతస్థులను గుర్తించి గౌరవించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. వారి అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా జైన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే అందుకు నిదర్శనమని ఆయన వెల్లడించారు. జైన మతస్థులు 14 నెలల పాటు నిష్టగా నిర్వహించే వర్షిత తపస్య ఉపవాస దీక్షా మహోత్సవాలు అరండల్‌పేట 3/1లోని పార్శ్వనాథ్ దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి విడదల రజినితో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి హాజరయ్యారు. ఆదినాథ్ భగవాన్, పార్శ్వనాథ్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం లేళ్ళ అప్పి రెడ్డి మాట్లాడుతూ, సమాజ హితాన్ని కాంక్షిస్తూ లోకకల్యాణార్థం ఆదినాథ్ భగవాన్ స్వయంగా ఆచ˘రించి చూపిన పవిత్రమైన ఈ దీక్షలను అనాదిగా కొనసాగిస్తున్న జైన మతస్థుల దీక్షాధక్షతను ప్రశంసించా రు. అందరూ బాగుండాలన్న సత్సంక ల్పంతో జరుగుతున్న ఈ పవిత్ర కార్యక్రమంలో తమను భాగస్వా మ్యం చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారవర్గాల సంక్షేమం కోసం సంపూర్ణ సహాయసహకారాలు అందించినట్లు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. ప్రత్యేకించి వ్యాపార రంగంలో స్థిరపడిన జైనుల అభ్యున్నతి కోసం సీఎం జగన్ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జగనన్న స్ఫూర్తితో తాను కూడా మీ కుటుంబ సభ్యుడిలా ఇప్పటి వరకు ఎలాగైతే సహాయసహ కారాలు అందించానో.. ఇకపై అంతకు మించి అండదండలు అందిస్తానని తెలిపారు. మీరు కూడా పార్టీ పట్ల సంపూర్ణ విశ్వాసంతో పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా మీ ముందుకొచ్చిన మంత్రి విడదల రజినికి మనస్ఫూర్తిగా మద్ధతు పలికి భారీ మెజారిటీతో గెలిపించాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ, ఈ పవిత్ర దీక్షల సందర్భంగా జైన మతస్థులను కలవడం శుభపరిణామంగా భావిస్తు న్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన తనకు మీ వంటి సమాజ హితాన్ని కాంక్షించే మంచి మనస్కుల మద్దతు కావాలని కోరారు. మీతో సహా అన్ని వర్గాల ప్రజల మేలు కోరే వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలంటే అందుకు మీ అందరి ఆశీస్సులు ఎంతో అవసరమని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో తనకు అండగా నిలవాలని ఆమె కోరారు. తాను కూడా మీరు చేసిన మేలును మరవకుండా మీ అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని విడదల రజిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జైన సంఘం ప్రతినిధులు జయంతిలాల్, రాజేష్, పప్పు, ముకేష్, మహేంద్ర గులేచా, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, జగన్ కోటి తదితరులు పాల్గొన్నారు.

# రచ్చబండలో సవివరంగా సమస్యలను తెలుసుకుంటున్న నారా లోకేష్



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : మండలంలోని చింతల పూడి మంచికలపూడి ,కంఠంరాజు కొండూరు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తుల నుండి పలు సమస్యలను. తెలుసుకు న్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, స్మశాన వాటిక ఇళ్ల స్థలాలు తదితర సమస్యల గురించి ప్రజలు నారా లోకేష్ కి విన్నవించారు. తదుపరి ప్రజల తో మమేకమై నారా లోకేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు. ముందు మంగళగిరి కి రావడం జరిగిందన్నారు. మీ సమస్యలను. తెలుసుకో లేకపోవడం వలన ఓటమి చెందానని అన్నారు. ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గము నుండి వెళ్లలేదని ప్రజలకు పలు రకాల సేవలు అంది స్తున్నానని నారా లోకేష్ అన్నారు. 29 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నానని నారా లోకేష్ అన్నారు .శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డిని రెండు పర్యాయాలు గెలిపిం చారని, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్ప టికీ రోడ్లు,అభివృద్ధి చెందలేదని ,ఉద్యోగాలు లేవని మంగళగిరి నియోజకవర్గంరూపురేఖలే పూర్తిగా మారిపోయాయని నారా లోకేష్ విమర్శించారు ..ప్రతి పంచాయతీలో భూగర్భ డ్రైనేజీ ని శాశ్వత పరిష్కారంగా గుర్తించి పరిష్కరిస్తానన్నారు. సురక్షితమైన నీరుని ప్రతి ఒక్కరికి అందించటమే తమ ధ్యేయమన్నారు. అందరూ అసూయపడే విధంగా రోడ్లను మెరుగుపరుస్తానన్నారు. నియోజ కవర్గంలో నిరుపే.దల కల.లు తీరుస్తానన్నారు. నియోజకవర్గంలో 20వేల ఇల్లు కట్టిస్తానని నిరుపేదల కలలు నెరవేరుస్తానన్నారు. ఐదు సంవత్సరాలలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తా అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే మీ వద్దకు వస్తానని నారా లోకేష్ అన్నా రు. ప్రజలందరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించాలని నారా లోకేష్ ఈ సందర్భంగా కోరారు .మీకు అందుబాటు లో ఎల్లవేళలా ఉంటానని మీ సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చే హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తానని నారా లోకేష్ అన్నారు .ప్రతిపక్షంలోనే పలు రకాల సేవలు అందించానని అధికారంలోకి వస్తే మరిన్ని సేవలను అందించి నియోజకవర్గం ను మోడల్ గా తీర్చిదిద్దుతా. నని నారా లోకేష్ అన్నారు. రచ్చబండ కార్యక్రమానికి విశేషం గా మహిళలు. ప్రజలు తరలివచ్చారు నారా లోకేష్ గ్రామంలోకి. రాగానే పుష్పగుచ్ఛా.లను అందించి గజమాలతో. స్వాగతం పలికారు. చింతలపూడి గ్రామమునకు నారా లోకేష్ రాకతో గ్రామములో తెలుగుదేశం పవనాలు వెల్లువెత్తాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల అన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా పలువురు గ్రామంలోని. సమస్యలను నారా లోకేష్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి గ్రామ సర్పంచ్ తాడి.బో యిన రామకృష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు అనిత, పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, కొరి.టాల సురేష్ ,చంటి ,అశోక్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు. .

# మంగళగిరిని గోల్డ్ హబ్ గా తీర్చిదిద్దుతా !




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరి పట్టణ ప్రముఖ బిసి నేత ఆకురాతి నాగేంద్రం సహా 200 కుటుంబాలు యువనేత నారా లోకేష్ సమక్షంలో సోమవారం ఉండవల్లి లోని నివాసంలో తెలుగు దేశం పార్టీలోకి చేరారు. వారందరికి యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగేంద్రంతో పాటు గోలి నాగార్జున, కొల్లి వెంకటరమణ, కాసుల వేణు, కాటాబత్తుల విజయ్, పెంటపాటి రవి, మునగాల శ్రీనివాస్, వద్ది వసంత, ఆకురాతి శ్రీను, చీపురి వెంకటేశ్వరరావు, నాగులపల్లి వెంకటరత్నం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... బంగారు నగల పేరు చెబితే మంగళగిరి గుర్తొచ్చేవిధంగా మంగళగిరి ప్రాంతాన్ని గోల్డ్ హబ్ గా తీర్చిదిదుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం అని చెప్పారు. కోవిడ్ సమయంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అనేక విధాలుగా సేవ చేశామని, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ 29 సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. గతంలో మంగళగిరికి ఐటీ కంపెనీలు తీసుకువచ్చానని, మళ్లీ అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున ఐటి కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని చెప్పారు. చేనేతలను అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఇచ్చిన అన్ని హామీలన్నీ నెరవేర్చి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, జగ్గారపు రాము, మంద్రు రాము, చిలకా వెంకటేశ్వరరావు, గుంటి నాగరాజు, వంగర రమేష్, కాశిన కొండలు, వడిశ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలక్ష్మి అమ్మవారి కళ్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా సోమవారం ఆదిలక్ష్మి నారాయణుల కళ్యాణం వైభవంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. వేదపండితల ఆధ్వర్యంలో ఆదిలక్ష్మీనారాయణుల ఉత్సవమూర్తులకు దంపతులచే కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపేట ప్రసాద్ పర్యవేక్షించారు.

# మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తా !



మంగళగిరి రూరల్ మేజర్ న్యూస్ : మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చడమే లక్ష్యమని, రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశమిస్తే అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని పలువురు తటస్థ ప్రముఖులను యువనేత లోకేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత మంగళగిరి 8వవార్డుకు చెందిన ప్రముఖుడు అందే వెంకన్న నివాసానికి వెళ్లిన యువనేతకు వారి కుటుంబసభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. ఆర్ఎస్ఎస్ లో క్రియాశీలక సంచాలక్ సభ్యుడిగా ఉన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలతో పాటు పద్మశాలి సామాజికవర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంకన్నఈ సందర్భంగా యువనేత ఎదుట ప్రస్తావించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా తాను రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై లోతైన అధ్యయనం చేశానని, అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని చెప్పారు. ఇప్పటికే టాటా ట్రస్ట్ ద్వారా చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించే పైలట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని, ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరో 2నెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతలకు ఉత్పత్తులకు జివిస్సీ రద్దుచేయాలని నిర్ణయించామని తెలిపారు. తర్వాత నవులూరు వెళ్లి యాదవ సామాజికవర్గ ప్రముఖుడు, రైస్ మిల్లర్, ఇటుకల వ్యాపారి బత్తుల శ్రీనివాసరావును కలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము నిర్వహిస్తున్న వ్యాపారాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఏ వ్యాపారవర్గం ప్రశాంతంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇసుక అందుబాటులో లేకుండా చేయడంతో నిర్మాణరంగం తీవ్రంగా దెబ్బతిందని చెప్పారు. రాబోయే ప్రజాప్రభుత్వంలో ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో యాదవ సామాజికవర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీనివాసరావు ఈ సందర్భంగా ప్రస్తావించారు. బిసిలకు అన్నివిధాలా అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీయేనని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. చివరగా మంగళగిరి రూరల్ యర్రబాలెం వెళ్లి ముస్లిం సామాజికవర్గ ప్రముఖుడు, ఆటోమొ బైల్ వ్యాపారి సయ్యద్ బాజీ షేక్ ను కలుసు కున్నారు. ఈ సందర్భంగా బాజీ షేక్ మాట్లాడు తూ... అమరావతి నిర్మాణ పనులను నిలిపివేయడం వల్ల తమ గ్రామంలో ఎంతో మంది యువ కులు నిరుద్యోగులుగా మారారని తెలిపారు. యర్ర బాలెంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకో వాల్సిందిగా విన్నవించారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... టిడిపి హయాంలో మైనార్టీల అభివృ ద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసాం, రంజాన్ తోఫా, పెళ్లి కానుక, ఇమామ్ , మౌజామ్ లకు గౌరవ వేతనం, షాదిఖానాల నిర్మాణం, రంజాన్ వస్తే మసీదుల మరమత్తులు, రంగులు వెయ్యడానికి నిధులు కేటాయించడం జరిగింది. కానీ జగన్ ప్రభుత్వం మైనార్టీలకు ఉన్న సంక్షేమ కార్య క్రమాలు రద్దు చేసింది. వైకాపా నాయకులు దాడులు, వేధింపులు కారణంగా అబ్దుల్ సలామ్, మిస్బా, ఇబ్రహీం లాంటి ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు అని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రజాప్ర భుత్వం ఏర్పాటైన వెంటనే అమరావతి నిర్మాణ పనులను జెట్ స్పీడుతో పరుగులు తీయిస్తారని చెప్పారు. అధికారంలోకి వచ్చాక యర్రబాలెంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని యువనేత హామీ ఇచ్చారు.

# గుంటూరులో పెమ్మసాని వైబ్రేషన్స్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఇపుడు ఎక్కడ చూసినా మ్మసాని వైబ్రేషన్స్ కనిపిస్తూన్నాయని ప్రముఖ వైద్యులు మన్నవ రాధా కృష్ణ మూర్తి (ఎం.డీ) చెప్పారు. స్థానిక బ్రాడి పేటలోని మన్నవ నివాసానికి వెళ్లిన టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ ఆయనను మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. అనంతరం డా. మన్నవకు శాలువా కప్పి సత్కరించిన పెమ్మసాని కాసేపు ఆయనతో మాట్లాడారు. వైద్యునిగా మన్నవకు ఉన్న అనుభవం తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చించుకున్నారు. కాగా వైద్యులు రాధా కృష్ణ మూర్తి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ప్రజలందరూ చర్చించుకునే స్థాయి అందరికీ దక్కదని, ఆ స్థాయిలోనే ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే మాట్లాడుతూ మన్నవ రాధాకృష్ణ చేసిన కృషి ఎనలేనిది అని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

# టీడీఎస్‌పై విధిగా అవగాహన అవసరం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బ్యాంకింగ్ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరూ టీడీఎస్‌పై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఆదాయపుపన్ను శాఖ అధికారి జగదీష్ కోరారు. విజయవాడలోని టీడీఎస్ కమిషనర్ ఆదేశాల మేరకు గుంటూరు ఆదాయ పన్ను శాఖ టీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జీడీసీసీ బ్యాంకులో టీడీఎస్‌పై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగదీష్ మాట్లాడుతూ, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది సంపూర్ణ అవగాహనతో సక్రమంగా టీడీఎస్ అమలయ్యేలా చూడాలని సూచించారు. ఆదాయపన్ను శాఖ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, టీడీఎస్ చెల్లించే అంశంలో పాటించాల్సిన నియమ నిబంధనలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జీతాలపై ప్రతి నెలా దామాషా పద్ధతిలో టీడీఎస్ చేయాలనీ.. డిపాజిట్లపై వచ్చే వడ్డీతో పాటు, బ్యాంకు భవనాలకు చెల్లించే అద్దె 2,40,000 దాటితే విధిగా 10శాతం టీడీఎస్ ఉంటుందనీ.. ఆయన తెలిపారు. బ్యాంకు సిబ్బంది సందేహాలకు సమాధానమిస్తూ పలు సెక్షన్ల కింద బ్యాంకు వసూలు చేయాల్సిన టీడీఎస్ గురించి సమగ్రంగా వివరించారు. జిల్లాలోని కోఆపరేటివ్ బ్యాంకుకు సంబంధించిన అన్ని బ్రాంచీల మేనేజర్లు హాజరైన ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారి రాజశేఖర్, జీడీసీసీ బ్యాంకు సీఈఓ కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు కచ్చితంగా పాటించాలి




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల రిటర్నింగ్ అధికారులు , నోడల్ అధికారులు భారత ఎన్నికల కమిషన్ వారి గైడ్ లైన్స్ మేరకు ఎన్నికల విధులు తూ.చా తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసి సమావేశ మందిరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికా రులు మరియు నోడల్ అధికారులతో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై చేపడుతున్న చర్యలపై జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈసిఐ గైడ్ లైన్స్ మేరకు ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ప్రతి రోజు సమర్పించాల్సిన నివేదికలను పంపించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలోపు పంపించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించి నివేదికలు సకాలంలో అందించాలని , వాటిని కన్సాలిడేట్ చేసి రాష్ట్ర ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. సి విజిల్ లో ఇప్పటికే కొన్ని కంప్లైంట్స్ వచ్చి వున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లోను గరిష్టంగా ఫిర్యాదు అందిన వంద నిమిషాల లోపు సి విజిల్ కంప్లైంట్స్ పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమీక్ష నందు శాసన సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు మరియు నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణ విధుల్లో వారు చేపట్టిన చర్యలను జిల్లా ఎన్నికల అధికారి వారికి వివరించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, డీఆర్ఓ పెద్ది రోజా, రిటర్నింగ్ అధికారులు , నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు భవనాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే భవన యజమాని అంగీకార పత్రం అవసరం

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రైవేటు స్తలాల్లో, భవనాలలో ఏర్పాటు చేసే రాజకీయ పార్టీల ప్రచార ఫ్లెక్సీలు, జెండాలు, బోర్డులకు సదరు స్తల,భవన యజమాని అంగీకార పత్రం తప్పనిసరి అని నగర కమీషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ) కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కమిషనర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, సిటీ ప్లానర్ తన చాంబర్ లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పై అమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా శనివారం నుండి సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తొలుత గుంటూరు పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాలలో ప్రధాన వీధులు సెంటర్‌లలో ఉన్న రాజకీయ పార్టీల బోర్డులు, ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించామని, మంగళవారం మధ్యాన్నం నాటికి ప్రైవేటు స్తలాలు, భవనాలలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ప్రచార బోర్డుల తొలగింపు పూర్తి చేయాల్సిన ఉండన్నారు. ప్రైవేటు స్తలాల్లో, భవనాల పై ఏర్పాటు చేసే రాజకీయ పార్టీల బ్యానర్లు, బోర్డులకు సదరు యజమాని అంగీకర పత్రం తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. అంగీకార పత్రం లేని వాటిని మంగళవారం మధ్యానం తరువాత పూర్తి తొలగిస్తామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా కోరారు. పార్టీల ఆఫీస్ లకు కూడా ఎన్నికల్ సంఘం నిబంధనల మేరకు 4/8 సైజ్ లో ఒక జెండా, ఒక బోర్డు మాత్రమె ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే సచివాలయ ప్లానింగ్ మరియు ఏమినితి కార్యదర్శులకు తమ పరిధిలో ఉన్న ప్రైవేటు స్తలాలు, భావనాల్లో ఉన్న రాజకీయ పార్టీల బోర్డు లు, బ్యానర్లను గుర్తించాలని ఆదేశించారు. తదుపరి ప్రైవేటు స్తల యజమానుల అంగీకార పత్రం లేని వాటిని మంగళవారం నుండి వాటి పై పెయింట్ చేయడం, తొలగించడానికి ఆదేశించామని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు వెంకట లక్ష్మి, సునీల్, నిరంజన్, భీమరాజు,సూపరిండెంట్ పద్మ, రాజకీయ పార్టీలైన టిడిపి నుండి సి.హెచ్ వన్య,బిఎస్పి నుండి సిహెచ్.వాసు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి మహబూబ్ జాని, సి.పి.యం నుండి షేక్ ఖాసిం షాహిద్ పాల్గొన్నారు.

# ప్రధానికి నమస్కరించిన బోనబోయిన



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు ఎన్ డి ఏ చేతిలో ఉందని చేతిలో , భారతదేశ ప్రగతి ప్రధాని మోదీ చేతుల్లో ఉందని జనసేన నాయ కులు లిబోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నా రు. ఆదివారం చిలకలూ రిపేట వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీని ఆయన నమస్కరించి హర్షం వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలో జరిగిన ప్రజా గళంభారీ బహిరంగ సభ కి విచ్చేసిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ లావుకి వినతి పత్రం అందజేత



రెంటచింతల మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారానికి తప్పకుండా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృ ష్ణదేవరాయలు అన్నారు. సోమవారం మాచర్ల నియోజకవర్గం శాలివాహన సాధికార సంఘ కన్వీనర్ , తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు,పార్లమెంట్ అధ్యక్షులు ఆరేపిల్లి ఏడుకొండలు ఆధ్వర్యంలో పలువురు నరసరావుపేట వెళ్లి ఎంపీ లావుకు వినతి పత్రం అందజేశారు. 25 సెంట్ల స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, సబ్సీడీ రుణాలు మంజూరు చేయాలని నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఎంపీ కలిసిన వారిలో శాలివాహన బలిజేపల్లి శ్రీనివాసరావు,పవన్ కుమార్, సన్నెగంటి సిద్దయ్య మల్లిఖార్జున తదితరులున్నారు.

# ప్రజాగళం సభలో పోలీసుల వైఫల్యం - మన్నవ మోహనకృష్ణ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక. సూర్య బ్యూరో : ఆదివారం చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరిగిన ప్రజాగళం మహాసభ నభూతో నభవిష్యత్ అనేరీతిలో సాగింది. 300 ఎకరాల్లో సభకు స్థలం చాలక కిలోమీటర్ల మేర ప్రజలు బయటే ఉండిపోయారు. సభా స్థలానికి అటు, ఇటు కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ స్తంభించి పోయింది. దేశ ప్రధాని నరేంద్రమోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి అగ్ర నేతలు సభలో పాల్గొంటున్నారని తెలిసి కూడా రాష్ట్ర పోలీసుల నిర్లక్ష్యం కారణంగా సభలో భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించాయి. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర పోలీసు విభాగం ఎంతగా నీరుగారిపోయిందో, అధికార పార్టీ అరాచకానికి దాసోహమైందో వారు వ్యవహరించిన తీరుతో స్పష్టమైంది. దేశ ప్రధాని పాల్గొనే సభ భద్రతనూ జగన్ సర్కార్ గాలికొది లేయడం దుర్మార్గాం." అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన గుంటూరులోని తన కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైసీపీకి వాలంటీర్లుగా పనిచేస్తున్న రాష్ట్ర పోలీసులు చంద్రబాబుపై రాళ్ల దాడి జరిగినా, నారా లోకేశ్ పాదయాత్ర అడ్డుకున్నా, పవన్ కళ్యాణ్‌ను నిర్బంధించినా, ప్రతిపక్షాలు ఆందోళనకు పిలుపునిచ్చినా.. బాధితులపైనే కేసులు పెట్టడం తప్ప నిందితులపై చర్యలు తీసుకున్న దాఖాలాలు ఇంత వరకు రాష్ట్రంలో లేవని మోహనకృష్ణ మండిపడ్డారు. ప్రధాని పర్యటన సమయంలో కూడా అదే రకమైన నిర్లక్ష్యం, వివక్షతో పోలీసులు వ్యవహరించారని అన్నారు. పోలీస్ శాఖలోని కొంత మంది అధికారులు వైసీపీకి వాలంటీర్లుగా పని చేస్తున్నారని... ప్రధాని పాల్గొన్న సభ విషయంలో వ్యవహరించిన తీరుతో అర్ధమైందన్నారు. దేశంలోని ప్రముఖులకు ఎస్పీజీ, జెడ్ ప్లస్, జెడ్, వై ప్లస్, వై, ఎక్స్ కేటగిరీల భద్రత కేటాయిస్తారని, చిలకలూరిపేటలోని సభలో ఆ భద్రతా కేటగిరీలకు చెందిన వ్యక్తులే వేదికపై ఉన్నారని, ఆ స్థాయి నాయకులు రాష్ట్రంలో పర్యటిస్తున్నపుడు రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవేనా అని ప్రశ్నించారు. ప్రజాగళం సభపై డీజీపీ గానీ, చీఫ్ సెక్రటరీ గానీ పర్యవేక్షించడం పక్కన పెడితే.. కనీసం పట్టించుకున్న దాఖలాలు కూడా లేవని అన్నారు. ప్రధాన మంత్రి పర్యటనలో ప్రత్యేక ప్రొటోకాల్ ఉంటుందని, ఎస్పీజీతో పాటు స్థానిక పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షిస్తారని, బ్లూ బుక్ భద్రతతో ప్రధాని, రాష్ట్రపతికి ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయనే విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా? అని మోహనకృష్ణ ప్రశ్నించారు. ప్రధాని వేధికపై ఉన్న సమయంలో కనీస భద్రత కల్పించకుండా వందలాది మంది పోలీసులు రోడ్డుపై గుమిగూడి వేడుక చూస్తున్నట్లుగా ఉండడం జగన్‌రెడ్డి నియంతృత్వానికి పరాకాష్ట అని, భద్రతా వైఫల్యాలు, ప్రభుత్వ నిర్లక్ష్యం, వివక్ష స్పష్టంగా బట్టబయలయ్యాయని ధ్వజమెత్తారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించినందుకు డీజీపీ, పల్నాడు ఎస్పీ బాధ్యత వహించాలని, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా ఎన్నికలు ఏప్రిల్ 5న



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 18 3 2024 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయము నందు జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా ఎన్నికల జిల్లా ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. గుంటూరు జిల్లా ఎన్నికలకు జిల్లా ఎన్నికల అధికారిగా శ్రీ జి.నాగసాయి (రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ), సహ ఎన్నికల అధికారిగా కిషోర్ కుమార్ (రాష్ట్ర కార్యదర్శి) గారు విచ్చేయుచున్నారు. ఎన్నికల యొక్క నియమావళి ప్రకారము ఎన్నికల నామినేషన్ కార్యక్రమము మార్చి 28 న ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంటల వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం నందు స్వీకరించడం జరిగుతుంది. అదేవిధంగా నామినేషన్ ఉపసంహరణ మార్చి 29 తేదీ ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగును. ఎన్నికలు ఏప్రిల్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయము నందు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగును. తరువాత లెక్కింపు కార్యక్రమం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరుగును. ఈ కార్యక్రమంలో 8 తాలూకా యూనిట్ ల నుండి 137 మంది కార్యవర్గ సభ్యులు మరియు నగర శాఖ కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు. వీరందరూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించు కుంటారని తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఏ సంఘము నకు లేని విధంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఈ ఎన్నికలను నిర్వహిస్తుండడం గమనార్హమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా తో పాటు జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, సహాధ్యక్షులు మహేష్ బాబు, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ కరీముల్లా షాఖాదరి, జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, నగరశాఖ అధ్య క్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీతోనే ప్రజలందరికీ మేలు - మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీతోనే ప్రజలందరికీ మేలు చేకూరుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరులోని ఏటీ అగ్రహారం ఆరో లైనులో పరశురామ బ్రాహ్మణ సంఘం మహిళా విభాగం కార్యదర్శి నందిరాజు మీనాక్షి ఆధ్వర్యంలో సోమవారం 30 మంది మహిళలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ యద్దనపల్లి బాలరాజు కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన విడదల రజిని మహిళలకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారందరితో ఆప్యాయంగా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కి మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. మహిళల్లో పెద్ద ఎత్తున సానుకూల స్పందన కనిపిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి మహిళా సాధికారత సాధ్యం దిశగా రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాలన కొనసాగిందని వివరించారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలు అన్నీ మహిళలకు ప్రాధాన్యం కల్పించేలా రూపొందించినవే అని చెప్పారు. అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, పేదలంరదికీ ఇళ్లు.. ఇలా అన్నీ పథకాలు, అన్ని సంక్షేమ కార్యక్రమాలు మహిళలకు నేరుగా లబ్ధి కలిగించేలా రూపొందించినవే అని చెప్పారు. ఇంత గొప్ప పరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే చెల్లిందని వెల్లడించారు. ఇవన్నీ చూసే రాష్ట్రంలోని అన్ని వర్గాల మహిళలు పెద్ద ఎత్తున వైఎస్ జగన్‌కు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. అధికారం కోసమే కూటములు చంద్రబాబునాయుడు కేవలం అధికారమే పరమావధిగా కూటములు కడుతున్నారని, అలవికాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. ఏరు దాటాక తెప్ప తగలేయడం.. అనేది చంద్రబాబు స్వభాం అనే విషయం ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసనని చెప్పారు. 2014లో ఇలాగే మూడు పార్టీల కూటమితో, 650కు పైగా హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు... తన ఐదేళ్ల పాలనలో ఏం చేశాడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని వివరించారు. రాష్ట్ర ప్రజలు మరోసారి అటువంటి తప్పు చేయడానికి సిద్ధంగా లేరని పేర్కొన్నారు. అనంతరం పార్టీకం డువా కప్పి మహిళలను మంత్రి విడదల రజిని వైఎస్సార్ సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గెలుపే ధ్యేయంగా అంతా పనిచేస్తామని మహిళలు మంత్రికి తెలిపారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో పరశురామ బ్రాహ్మణ మహిళా సంఘం సభ్యులు కాపా ఆదిలక్ష్మి, వి.పద్మావతి, ఎన్.రాజ్యలక్ష్మి, పి.విజయ, బి.దుర్గ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రోషన్, అందుగుల సంతోష్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆయా అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని ఏమీ చేయలేదని అందరికీ తెలుసు





## అందుకే ఒక్క అవకాశం అడుగుతున్నా: వెనిగండ్ల రాము

### గుడ్లవల్లేరు మండలం కురాడలో టీడీపీ జనసేన బీజేపీ ఇంటింటి ప్రచారం.



**గుడివాడ, మేజర్ న్యూస్:** 4సార్లు నమ్మకంతో గెలిపిస్తే కొడాలి నాని ఏమీ చేయకుండా ప్రజలను సమస్యలలోకి నెట్టరని ఈ విషయం మీ అందరికీ తెలుసని అందుకే తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని అడుగుతున్నట్టు టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము కోరారు. గుడ్లవల్లేరు మండలం కూరాడలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి వెనిగండ్ల రాము ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ పర్యటనకు వచ్చిన రాము, నాయకులకు కూరాడ లాకుల వద్ద పార్టీల నాయకులు, ప్రజలు సోమవారం ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి భారీ ర్యాలీగా రాము గ్రామంలో ఇంటింటికీ పర్యటించి బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారెంటీ పథకాలపై ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళ హారతులతో రాముకు స్వాగతం పలుకడంతో పాటు, విజయోస్తు అంటూ రామును ఆశీర్వదించారు. పూర్తిగా పూడికపోయి, దుర్భర స్థితిలో ఉన్న కూరాడ పంట కాలువ పరిస్థితిపై రాము సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అడుగడుగునా ప్రజలు సమస్యలను చెబుతున్నారని, ప్రజల నమ్మకాన్ని కొడాలి నాని అలుసుగా తీసుకుని యేమీ చేయకుండా గుడివాడను 20యేళ్లు వెనక్కి నెట్టారన్నారు. తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతానన్నారు. ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, పార్టీ నాయకులు కొడాలి రామరాజు, వల్లభనేని బాబురావు, సాయన పుష్పవతి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, కూరాడ టీడీపీ నాయకులు వాసా శ్రీరామచంద్రమూర్తి, కళ్యాణపు నవాబు, సీరం నాగ రమేష్, పులి ప్రసాద్, మద్దాలి నాని, సీరం సుబ్బారావు,దాసరి కృష్ణారావు, సాయన బాబురావు, రావాడ గోపాల్, ఆకుల శివయ్య, మండల టీడీపీ నాయకులుసాయన పుష్పావతి, అడుసుమిల్లి చిట్టిబాబు, శివప్రసాద్, బొప్పన శివప్రసాద్, పొట్లూరి రవి, చాపరాల బాలాజీ, చాపరాల రాజా, సురగాని ప్రసాద్, కాగిత నరేంద్ర, గోవాద శివ , చింతలగుంట మోహన్ ,పామర్తి కన్య భాస్కరరావు, ఆకుల శివయ్య, దేవిశెట్టి రామకృష్ణ, ప్రసాద్, జంగం మోహన్, సమ్మెట సాంబయ్య, తూము పద్మజ,తెల్లాకుల నాగలక్ష్మి, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుకుదురులో అంబటి ప్రచారం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలం ములుకు దురు గ్రామంలో సోమవారం పొన్నూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సుడిగాలి పర్యటన చేశారు. పార్టీ నాయకులు, ముఖ్యలను కలుస్తూ పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలు వేరెవరు ఏ రాష్ట్రంలోనూ చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. విద్యా వైద్యం వ్యవసాయ రంగాలలో సమూలమైన మార్పులు తీసుకురావడం ద్వారా రాష్ట్ర పురోగతికి బాటలు వేశారన్నారు. సచివాల వ్యవస్థ ఏర్పాటు చేయటం ద్వారా అవినీతికి తావులేని పాలనను అందిస్తున్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని పథకాలను ఇంటి వద్దకు అందించడంలో సఫలీకృతమయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా అన్నదానం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణంలో గత సంవత్సర కాలం నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ వారు మొదటి వార్షికోత్సవవేడుకలు నిడుబ్రోలు లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఆర్కే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు చింతల రత్నకుమారి మాట్లాడుతూ పేదలైన వారికి చేతనైనంతలో ఆదరించి చేయూత ఇవ్వాలన్నదే ఈ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని గత సంవత్సర కాలం నుంచి శక్తి వంచన లేకుండా సేవా కార్యక్రమాలు చేశామని, రాబోయే రోజుల్లో ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిరుపేదలైన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానంలో అందరికీ ఆదర్శం మస్తాన్ వలి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటూ తోటి ప్రాణం కాపాడాలనే మానవత్వంతో రక్తదానం చేసిన మస్తాన్ వలి అత్యవసర పరిస్థితిలో గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరమని మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ ని అడగ్గా వెంటనే మస్తాన్ కి కాల్ చేసి అన్న బ్లడ్ అవసరం అని అడిగిన వెంటనే నేను వెళ్లి ఇస్తాను అని చెప్పి ముస్లిమ్స్ కు ఎంతో పవిత్రమైన నెల ఉపవాసం ఉండి కూడా తోటి ప్రాణాన్ని కాపాడాలి అని మానవత్వంతో కుల మత రాజకీయాలకు అతీతంగా మస్తాన్ వలి గుంటూరు వచ్చి బ్లడ్ ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఉమా శంకర్ మాట్లాడుతూ మస్తాన్ వలి లా ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించి కుల మత రాజకీయాలను పక్కనపెట్టి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. మానవత్వాన్ని కాపాడండి మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున మస్తాన్ వలి కు కృతజ్ఞతలు తెలియ చేశారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అన్నదానం రక్తదానం చేయాలనుకున్న తిరుమల శెట్టి ఉమాశంకర్ వారు 8333089722 ను సంప్రదించాలని ఆయన కోరారు.

### పటిష్ట సమన్వయానికి

# కమాండ్ కంట్రోల్ కేంద్రం



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 18, మేజర్ న్యూస్ :** ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఈసీఐ మార్గదర్శకాలకు అ నుగుణంగా నిర్వహించే దుకు కమాండ్ అండ్ కం ట్రోల్ కేంద్రాన్ని (ఐసీసీసీ) ఏర్పాటు చేయడం జరిగిం దని.. అధికారులు బృంద స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఢిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటాతో కలిసి కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం కార్యకలాపాలను పరిశీలించారు. సీ-విజిల్, కాల్‌సెంటర్, ఎన్నికల వ్యయ నిర్వహణ వ్యవస్థ (ఈఎస్ఎంఎస్), ఎంసీసీ, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికల నిర్వహణ తదితర విభాగాల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా నోడల్ అధికారులు, ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ స్క్వాడ్స్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ, స్వీప్ కార్యక్రమాలు తదితరాల మధ్య పటిష్ట సమన్వయ సాధనకు కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం కీలకమన్నారు. సీ విజిల్, నేషనల్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్, 1950 తదితర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించడం ఎంత ముఖ్యమో సరైన విధంగా నివేదికల్లో పొందుపరిచి ఏరోజుకారోజు సమర్పించడం ముఖ్యమన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు అనుసంధానమవుతూ నాణ్యమైన, కచ్చితమైన నివేదికలు రూపొందించాలన్నారు. విధుల నిర్వహణలో వేగంతో పాటు కచ్చితత్వం కూడా ముఖ్యమని కలెక్టర్ ఢిల్లీరావు స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ప్రజాగళం ఘన విజయం కూటమిదే అధికారం

### తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ నిర్ణయించుకుందని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజాగళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలిపారన్నారు. జగన్మోహన్ రెడ్డిహయాంలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనం అయిందని వైఎస్సార్ సీపీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలు వేరు కాదు. ఈ రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందినవి అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు, జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాలి అన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. రాష్ట్రంలోని వైకాపా మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారు జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వారికి అర్థమైంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేసింది. 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను అడ్డుకుంది. వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయి అని అన్నారు. జగన్ పాలన ఆర్థిక దుర్వినియోగం, అవినీతిలకు మారుపేరుగా మారింది. కలెక్టరేట్ కార్యాలయాలు, రైతు బజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టింది. రాబోయే ఎన్నికల్లో తెదేపా జనసేన భాజపా కూటమి ఘన విజయం సాధిస్తుందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి రాబోతున్నాయి అన్నారు. వైసిపిప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో ప్రజా గళం సభకు హాజరైన ప్రజానీకాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు అన్నారు.

# గుడివాడ వైసీపీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి వర్ధంతి





**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ వైసీపీ కార్యాలయంలో స్వర్గీయ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పార్టీ అగ్ర నాయకులు స్వర్గీయ అడపా బాబ్జి వర్ధంతి కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు మండలి హనుమంతరావు, తదితర నేతలు బాబ్జి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జోహార్ బాబ్జి అన్న అంటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాబ్జి మరణాన్ని టిడిపి రాజకీయంగా వాడుకుంటుందని మండలి హనుమంతరావు మండిపడ్డారు. బాబ్జిను వైస్ చైర్మన్ పదవి నుండి దింపడానికి తమ పార్టీలో నుండి చేరిన వ్యక్తులతో, కుట్రలు చేసింది టిడిపి కాదా అని ఆయన ప్రశ్నించారు. మరోసారి బాబ్జిపై అసత్య ప్రచారం చేస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. సోదర సమానుడు బాబ్జి లేని లోటు ఇప్పటికీ తమకు తీరనిదని పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్లో కొత్తగా ప్రాతినిధ్యం వహించే వారికి దిక్సూచిలా బాబ్జి నిలిచే వారన్నారు. బాబ్జి మరణం పార్టీకే కాక, ఆయన మిత్రుడు ఎమ్మెల్యే కొడాలి నానికు తీరని లోటని నాయకులు, కార్యకర్తలు, బాబ్జీ అభిమానులు, యువసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్జి బతికుండగా ఆయనను ఇబ్బందుల్లో పెట్టిన వ్యక్తులు ఈ ఇప్పుడు మీ ముందుకు వస్తున్నారని, వారిని ప్రజలు చెప్పుతో కొట్టాలని గొర్ల శ్రీను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయ కులు దుక్కిపాటి శశి భూషణ్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, సీనియర్ నాయకులు పాలేటి చంటి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్ట నాగమణి జాన్ విక్టర్, వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ,ఉపాధ్యక్షుడు అలీ బేగ్, బిసి సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషుబాబు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, వైయ స్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులుతులిమిలి యాషయ్య,పార్టీ నాయకులు వెంపటి సైమన్, జోగా సూర్యప్రకాశరావు, అల్లం రామ్మోహన్రావు, అడపా పండు, కోంకితల ఆంజనేయ ప్రసాద్, చుండురి శేఖర్, వీరిశెట్టి నరసింహారావు, గంటా శ్రీను, గిరి బాబాయ్, మూడేళ్ల ఉమా, సింగిరెడ్డి గగారిన్, తోట రాజేష్, అగస్త్యరాజు కృష్ణమోహన్, సర్దార్ బెగ్, జ్యోతుల సత్యవేణి, మామిళ్ళ ఎలీషా, చుండి బాబి, తాళ్లూరి ప్రశాంత్, కంచర్ల జగన్, సర్దార్ బేగ్, రవి స్వీట్స్ మోహన్, డాక్టర్ ఆర్కే, తోట సాయికుమార్, ప్రసాద్, వల్లూరు పల్లి సుధాకర్, గేదెల సత్యనారాయణ, సురేఖ, రమణ కుమార్, కంభం శీను,క్రేన్ బాబి, పెద్ది రమణ, జోగా నాగేశ్వరరావు, పాపిశెట్టి ప్రసాద్, దేవరపల్లి కోటి, శేషం నిర్మల, సింహాద్రి రాంబాబు, వీరిశెట్టి నరసింహారావు, గౌతమ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు,బాబ్జి అభిమానులు పాల్గొన్నారు.

# శౌరి బాబు జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** ప్రముఖ రంగస్థలం కళాకారులు దివి శౌరిబాబు పదవ వర్ధంతిని పురస్కరించుకుని చైల్డ్ హుడ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల దాహర్తిని తీర్చడమే లక్ష్యంగా అవనిగడ్డ కార్యాలయం వద్ద, పులిగడ్డ గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చైల్డ్ హుడ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డి లీలా కృష్ణ అన్నారు. ఈ ఏడాది తన తండ్రి దివి శౌరిబాబు 10 వ వర్ధంతిని పురస్కరించుకుని మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ జాయింట్ సెక్రటరీ అలవర్తి గోపాలకృష్ణ, మోపిదేవి శ్రీనివాసరావు, కమ్మిలి ప్రసాద్, ఠాగూర్, డాక్టర్ కృష్ణమోహన్, సామర్ల మల్లిఖార్జునరావు, పి మురళీ, యానం శోభన్బాబు, బండె శ్రీనులతో పాటు వలువురు సభ్యులు, తదితరులు పాల్గొని మజ్జిగ వంపిణీ చేశారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 18, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేపట్టారు. సోమవారం ఉదయం విజయవాడ, గవర్నర్ పేట చుండూరు వెంకటరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పరీక్ష జరుగుతున్న విధానాన్ని, సరళిని పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు కేంద్రంలో చేసిన





ఏర్పాట్లను పరిశీలించారు. గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి ఏర్పాట్లు సరిగా ఉన్నాయో లేదో చూశారు. పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, ఏవిధమైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను తీసుకురాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చీఫ్ సూపరింటెండెంట్లకు, పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు కలెక్టర్ డిల్లీరావు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 178 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 30వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి.



## ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌ను గెలిపించాలి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రభుద్ద రిపబ్లిక్ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థి గా నియమితులైన జెల్ది అనిల్ కుమార్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు కోరారు. గుంటూరు నగరంలోని ప్రభుద్ద రిపబ్లిక్ పార్టీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ ... ఆంధ్ర ప్రదేశ్ యునైటెడ్ ఫ్రంట్ నుండి అనిల్ కుమార్ ఎంపీగా పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇతను గత పది సంవత్సరాలుగా సేవా రంగంలో ఉంటూ... దళిత బహుజనుల ఉద్యమాల్లో పాల్గొంటూ.. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి జెల్ది అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ ఫ్రంట్ యువకులకు అవకాశం కల్పిం చటం ఆనందకరమన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జేడీ లక్ష్మీ నారాయణ (రిటైర్డ్ ఐపీఎస్), రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్), ఆల్ తెలుగు ప్రజా పార్టీ అధ్యక్షులు కేఎస్ భాగ్య రావు లకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుద్ద రిపబ్లిక్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి పైనం జాన్ బాబు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు లింగంగుంట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు, స్తంభాలపై వైసీపీ రంగులు తొలగించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చెట్లు, స్తంభాలపై వైసీపీ రంగులు తొలగించాలని అవనిగడ్డ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి అవనిగడ్డ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో రోడ్డు పక్కన చెట్లకు వైసీపీ జెండా రంగులు వేశారని, కరెంట్ స్తంభాలపై "వై నాట్ 175" అని వ్రాయించారని, అలాగే శిలాఫలకాలపై నాయకుల ఫోటోలు ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించాల్సిందిగా కోరుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని అనుసరించాలని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు కోరారు. ఆయనతో పాటుగా బండే రాఘవ, బచ్చు రఘునాథ్, మండలి రామ్మోహన్రావు, మేడికొండ విజయ్, దాసినేని శ్రీను, ఎలవర్తి చిన్న, షేక్ బాబావాలి, కొల్లూరి వాసు, రేపల్లె అంకినీడు, కొల్లూరి ఇమాన్యుల్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## ప్రధానికి ఘన స్వాగతం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చిలకలూరిపేట లో జరిగిన ప్రజా గళం సభకు హాజరైన భారత దేశప్రధానమంత్రి నరేంద్రమోడీ కి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ జనసేన ప్రముఖులు.